## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వేల : 2.00


## జవాన్లకు చేతులెత్తి దండం పెట్టిన రైతులు




**మన వార్త** నల్గొండ జిల్లా లో సాయంత్రం ఒక్కసారిగా అకాల వర్షం పడింది. దీంతో వడ్లపై కప్పిన పట్టాలు గాలికి లేచిపోయాయి. అదే సమయంలో అట్నుంచి ఆర్మీ జవాన్లు వెళ్తుండగా వడ్లు తడుస్తుండడం చూశారు.వెంటనే దిగి అక్కడున్న పట్టాలను కప్పి వడ్లను తడవకుండా చేశారు. దీంతో జవాన్లకు రైతులు చేతులెత్తి దండం పెట్టి హ్యాట్సాప్ చెప్పారు. దేశ సేవ చేయడమే కాదు.. రైతుల బాధలు తీర్చారంటూ స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేశారు.అకాల వర్షానికి వడ్లు తడుస్తుండగా రైతులకు ఆర్మీ జవాన్లు సాయం చేశారు. నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధి ఇబ్రహీంపేట స్టేజీ వద్ద ప్రధాన రోడ్డు వెంట రైతులు వడ్లను ఎండబెట్టారు.

## మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం




**మన వార్త** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లికి చెందిన వెంకటేశ్(40), సుమలత దంపతులు మంగళవారం తూప్రాన్ ఆస్పత్రిలో బంధువులను పరామర్శించేందుకు బైక్ పై వెళుతున్నారు. నర్సాపూర్ తూప్రాన్ ?రోడ్డుపైన దొంతి శివారులో గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ ఆర్డీసీ డిపో బస్సు ఎదురుగా వచ్చి బైక్ ను ఢీ కొట్టి ఆగింది.దీంతో వెంకటేశ్ బైక్ పై నుంచి ఎగిరి రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భర్తను కాపాడాలని భార్య రోదిస్తూ ప్రయాణికులను వేడుకుంది. అంబులెన్స్ కు కాల్ చేయగా గంటన్నర తర్వాత రావడంతో అప్పటికే వెంకటేశ్ చనిపోయాడు. రోడ్డుపై విగత జీవిగా పడి ఉన్న భర్త డెడ్ బాడీపై పడి భార్య రోధించిన తీరును చూసి ప్రయాణికులు కూడా కంటతడి పెట్టారు. అంబులెన్స్ టైమ్ కు రాకపోవడంతోనే చనిపోయినట్టు మృతుడి భార్య, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు..



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సాధిస్తుంది. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం నుండి సరస్వతి నది పుష్కరాలను ఘనంగా నిర్వహించే ఏర్పాట్లను చేస్తుంది.దీనికి సంబంధించిన వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను ప్రారంభించి.. పోస్టర్‌ను ఆవిష్కరించారు మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు. సరస్వతీ పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వం యాదగిరిగుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందని.. తమ ప్రభుత్వం వచ్చాక అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు మంత్రి కొండా సురేఖ.ఆలయాల దగ్గర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. దానిలో భాగంగానే.. మే 15 నుంచి 26 వరకు సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామన్నారు. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడించారు. అలాగే.. కాళేశ్వరంలో 17 అడుగుల సరస్వతి ఏకశిలా విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చే పండితులతో ప్రత్యేక హెూమాలు, హారతులు నిర్వహిస్తామన్నారు మంత్రి కొండా సురేఖ. తెలంగాణలో కాళేశ్వరం త్రివేణి సంగమం అన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. గోదావరి, ప్రాణహితతో కలిసి సరస్వతి అంతర్వాహినిగా ప్రవహిస్తుందని చెప్పారు. 2013లో తమ హయంలోనే సరస్వతీ పుష్కరాలు జరిగాయని.. ఇప్పుడు మరోసారి నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ పుష్కరాలకు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛతీస్‌గఢ్ నుంచి భక్తులు తరలివస్తారన్నారు. భక్తుల కోసం వంద పడకల టెంట్ సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి మానవ సంబంధాలు మారుతున్నాయా



**మన వార్త** ఆస్తులను పంచుకుంటున్న పిల్లలు కన్నవారి కడుపుకోతను మాత్రం అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. యాంత్రికయుగంలో బంధాలు అనుబంధాలు దూదిపింజల్లా తేలిపోతున్నాయి. ఓ ఇంటివారు కాగానే కన్నవారు పరాయివారవుతున్నారు. పిల్లల్ని పసితనం నుంచీ గారంబంగా పెంచి, ఉన్నత చదువులు చదివించి వారిని ఓస్థాయిలో నిలబెట్టేందుకు రెక్కలు ముక్కలు చేసుకున్న తల్లిదండ్రులకు చివరి దశలో ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఆర్థికస్థోమత లేక, పెళ్లాం పిల్లల్ని పోషించడమే కష్టమైపోతుందనుకుంటున్నారు కొందరు పుత్రరత్నాలు. చిన్నప్పుడు గోరుముద్దలు తినిపించిన అమ్మానాన్నల్ని వృద్ధాశ్రమానికి చేరుస్తున్నారు. కొంతమంది సంపాదన ఉండి కూడా.. వృద్ధాప్యంలో ఉన్న కన్నవారిని వదిలించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలో గతంలో వేళ్లమీద లెక్కపెట్టే సంఖ్యలో ఉన్న వృద్ధాశ్రమాలు ఇప్పుడు పదుల సంఖ్యకు చేరుకున్నాయి.అనాథల్లా కాకుండా ఆత్మీయుల్లా చూసుకుంటూ తమకింత నీడనిస్తున్న ఇలాంటి జాయ్ ఫౌండేషన్‌ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి పండుటాకులు. ఈ ఫౌండేషన్ లేకపోతే తామెప్పుడో దిక్కులేని చావు చచ్చేవాళ్ళమని, తమలాంటివారిని చేరదీసి కన్నబిడ్డలకు దూరంగా ఉన్నామన్న లోటు లేకుండా చూసుకుంటున్న ఫౌండేషన్‌కి రుణపడి ఉంటామంటున్నారు.కొందరు డబ్బున్నవాళు క్షణం తీరికలేనంత బిజీగా ఉండి తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేస్తున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడాల్సి రావటంతో తల్లిదండ్రులను తోడు తీసుకెళ్లలేక కొందరు అన్ని సదుపాయాలున్న ఓల్డేజ్ హెూమ్స్‌లో చేరుస్తున్నారు. తాము దగ్గర లేమన్న బాధ తప్ప అన్నీ తామే సమకూరుస్తున్నామంటున్నారు కొందరు. మిడిల్ క్లాస్ వాళ్ళు మాత్రం ఎన్జీవోలు రన్ చేస్తున్న ఉచిత వృద్ధాశ్రమాలలో తల్లిదండ్రులను ఉంచుతున్నారు.దేశ జనాభాలో గణాంకాలను బట్టి 10శాతంమంది వృద్ధులున్నారు. వారిలో 60 సంవత్సరాలు పైబడినవారే ఎక్కువ. అయితే ఈకాలపు యువత పెళ్లి తర్వాత కుటుంబంతో గడపాలని కోరుకోవడం లేదు. విడిగా ఉండాలనుకుంటున్నారు. తమ కెరీర్, సంపాదన, సంతోషం.. వీటిపైనే దృష్టిపెడుతోంది ప్రస్తుత జనరేషన్. ఉన్నోళ్లయినా లేనోళ్లయినా చెప్పుకోవడానికి అందరికీ ఏదో ఒక కారణం. కానీ కన్నవారి గుండెలు ఎంతలా తల్లడిల్లిపోతున్నాయో ఎంతమందికి తెలుసు.

## నెత్తురోడుతున్న రహదారి...

- తరచూ ప్రమాదాలు...
- అతివేగమే కారణమా...
- ట్రాఫిక్ నియంత్రణ లోపమా..



**జమ్మికుంట, ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట, హుజూరాబాద్ ప్రధాన రహదారి లో అయ్యాప్ప దేవాలయం నుండి మోత్కులగూడెం సమీపంలోని పెట్రోల్ బంకు వరకు రైల్వే వంతెన పై పాత మున్సిపల్ కూడలి లో తరచూ ప్రమాదాలు జరుగుతూ రోడ్డు నెత్తురు తో తడుస్తుంది.ప్రమాదాల బారిన పడ్డారు,ప్రాణాలు కోల్పోయారు.వారి కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.తీరని శోకం మిగిలింది. దీనికి అతివేగా కారణమా,అజాగ్రత్త కారణమా,ట్రాఫిక్ నియంత్రణ లోపమా అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.గత కొన్ని నెలల క్రితం అంబేద్కర్ కూడలి లోని పెట్రోల్ బంక్ సమీపంలోని ఒక వ్యాపారి కారు అజాగ్రత్త నడిపి కూలీలు మృత్యువాతపడ్డారు. అబం శుభం తెలియని ఎక్కడుతే గాని దొక్కాడని కూలీ మృతి చెందాడు. తండ్రిని చిన్నతనంలో కోల్పోయి మానసిక స్థితి సరిగలేని తల్లి తిరుపతి భార్య పిల్లలతో బతుకు తెరువుకోసం పట్టణానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్న తరుణంలో మంగళవారం రైల్వే వంతెన పైన డిఎం వ్యాన్ ఢీకొని మృత్యువాత పడ్డాడు.కుటుంబ పెద్దదిక్కు కోల్పోయి కుటుంబం ఆగమ్య గోచరంగా తయారైంది. ఈ ఘటన మాసిపోకముందే ఒక్క రోజు గడవకముందే మరో ప్రమాదం జరిగింది.తన బంధువుల పెళ్లి శుభకార్యానికి వెళ్ళి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇలా పట్టణంలో పలు చోట్లా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.పోలీసులు హెచ్చరికలు చేశారు పెనాల్టీలు వేస్తున్నారు. అయినా అతివేగానికి అడ్డుకట్ట పడటంలేదు.ప్రధాన కూడలిలో భద్రతా ఏర్పాట్లు చేయాలని కట్టుదిట్టమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోని రహదారులు నెత్తురుతో తడవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.








మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వడదెబ్బతో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా



ఎండ తీవ్రతకు వడదెబ్బతో మరణించిన వ్యక్తులకు ఎక్స్ గ్రేషియా పై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. ఈ మరణాలను రాష్ట్ర విపత్తుగా పరిగణిస్తూ, వడదెబ్బతో మరణించిన వారి కుటుంబాలకు రూ. 4 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించింది. గతంలో వడదెబ్బతో మృతి చెందిన వారికి రూ. 50 వేల ఎక్స్ గ్రేషియాను మాత్రమే అందించే పరిస్థితి ఉండగా, ఈ నిర్ణయంతో ప్రభుత్వ సహాయ పరమైన చర్యలు మరింత బలపడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం, ఎండల తీవ్రత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరికీ అప్రమత్తత పిలుపునిచ్చింది. వడగాల్పుల ప్రభావం నుండి రక్షించుకోవడానికి స్థానిక అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను ఖచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేసింది. ప్రజలకు, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువ సమయం గడపకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.వడదెబ్బ ప్రభావం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి సంబంధిత ఆరోగ్య శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నాయి. గ్రామ స్థాయిలో మొదలుకొని నగరాల వరకూ ఈ అవగాహన చర్యలు కొనసాగనున్నాయి. ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు వేడి గాలిపుంతలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.ప్రభుత్వం వడగాల్పులను విపత్తుగా ప్రకటించడం, తెలంగాణ ఈ జాబితాలో చేర్చడం ముఖ్యమైన చర్య అని చెప్పవచ్చు. కాగా, ఒక వ్యక్తి వడదెబ్బతో చనిపోయాడో లేదో తెలుసుకునేందుకు పోస్టుమార్టం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత, పిహెచ్.సి. డాక్టర్, ఎమ్మార్వో, ఎస్ఐలతో కూడిన కమిటీ ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ తర్వాత మాత్రమే ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందజేస్తారు.

## చిన్న శంకరంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 16** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ప్రారంభించారు ప్రారంభత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ను స్థానిక సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి వైస్ చైర్మన్ నగేష్ లో శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, వైస్ చైర్మన్ నగేష్, మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రాజు రెడ్డి, రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానాసత్యనారాయణ చిరంజీవి, రమేష్ గౌడ్, మనోజ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, వై బాబు, సిద్ధిరాములు, అక్బర్, మోహన్ నాయక్, గణేష్, ఏదుల్ మియా, నర్సింలు, వడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి...



**–తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్ట్ యూనియన్...**

**శంకరపట్నం:ఎప్రిల్16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని తహసిల్దార్ భాస్కర్ కు శంకరపట్నం జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కోరెం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ రచయిత పత్రిక సంపాదకులు పత్రికా రంగానికి సేవలందించిన సూరవరం ప్రతాప్ రెడ్డి విగ్రహాన్ని శంకరపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు విన్నవించారు. ఈకార్యక్రమంలో శంకరపట్నం జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గోపి శ్రీనివాస్ రెడ్డి,సలహాదారుడు కొరిమి వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్,జర్నలిస్టుల దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్,ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సాగర్,పల్లె స్వరూప,ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతం వెంకటేష్,సంయుక్త కార్యదర్శి కత్తెరమల్ల అరుణ్ కిరణ్, అధికార ప్రతినిధులు బక్కి ప్రణుదీప్,గరిగే రంజిత్,కార్యవర్గ సభ్యులు బక్కి అనిత్,తాళ్ళ సురేష్, నరేశ్,లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం



**శంకరపట్నం:ఎప్రిల్16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మెట్ పల్లి అంగన్వాడి-3 సెంటర్ లో సెక్టర్ పరిధిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ ఆఫీసర్ గొట్టే శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భం దాల్చిన నుండి వెయ్యి రోజుల వరకు ప్రాముఖ్యత గురించి,గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు. రాగులు,సజ్జలు,కొర్రలు మొదలగు త్రుణ దాన్యాలలో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు,అన్న ప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ మనోచిత్ర, పంచాయతీ కార్యదర్శి సరిత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సునీత,ఏఎన్ఎం సులోచన,అంగన్వాడి టీచర్లు,ఆశాలు తల్లులు పాల్గొన్నారు.

## ఇస్రో కి ఎంపికైన విద్యార్థినికి వివేకానంద వారి సన్మానం




**కొడిమ్యాల ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి శ్రీనివాస్)** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుండి ఇస్రోకి ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని కోలకాని అశ్విని ని స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో అశ్విని ని శాలువాతో సన్మానించి ప్రోత్సాహక బహుమతి అందించి అభినందించారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ. ఇస్రో యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో జాతీయస్థాయిలో 2019 నుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ మన జిల్లా నుండి ఇంతవరకు ఎవరు ఎంపిక కాకుండా. ఈ సంవత్సరం మన జిల్లాలో కొడిమ్యాల మోడల్ స్కూల్ నుండి అశ్విని ఎంపిక కావడం అనేది మన జిల్లాకే గర్వకారణమని తెలిపాడు. మిగతా విద్యార్థులు కూడా ఈమెను ఆదర్శంగా తీసుకొని అన్నిట్లో ముందుండాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి, సభ్యులు నాంపల్లి రామచంద్రం, చెన్న దేవేందర్, రాజమౌళి, చుక్క శ్రీనివాస్, అడ్లగట్ట రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగట్టు చిన్న జయంతికి రూ. 1.67 కోట్ల భారీ ఆదాయం



**మన వార్త. ఏప్రిల్ 16. మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్** మల్యాల మండలం కొండగట్టులో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి చిన్న జయంతి సందర్భంగా మొత్తం రూ. 1,67,73,800 భారీ ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు ఆలయంలో చిన్న జయంతోత్సవాలను అత్యంత వైభవంగా జరిపారు. సుమారు మూడు లక్షల పైచీలుకు మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో వివిధ టికెట్లను విక్రయించగా రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. లడ్డు పులిహోర ప్రసాదాల ద్వారా రూ. 97,16,800. దీక్ష విరమణ ద్వారా రూ.40,17,500. కేశఖండనం ద్వారా రూ. 11,78,000. శీఘ్ర దర్శనం ద్వారా రూ. 18,61,500. లభించినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 17,68,265 ఆదాయం అధికంగా వచ్చినట్లు ఆయన తెలిపారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి..




**–ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలి..**

**–భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అధికారులు , ప్రజాప్రతినిధులు కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన , చర్చించిన , పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు , వాటి ఇంప్లిమెంటేషన్ , వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద అవగాహన తీసుకోవడం జరిగింది. ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారు. అవి ప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసన సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుంది..కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కింద ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటది ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది అని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సోమారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం...



**సైదాపూర్ ఏప్రిల్ 16(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** హుస్నాబాద్ నియోజకవర్గం లోని సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా రైతుకు రూపాయలు 500 బోనస్ ఇస్తున్నామని, వాన కాలం పంటకు 1700 కోట్ల బోనస్ డబ్బులు రైతులకు అందించామన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. సోమరం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి, అడిషనల్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి , తాహసిల్దార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి



**వేములవాడ , ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే స్టేట్ (ఐజేయు) అధ్యక్షుడు విరాహత్ అలీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు అద్దాల మండపంలో ఆశీర్వదించగా ఈవో వినోద్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట స్థానిక జర్నలిస్టులు, మరియు ఆలయ ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్ జి అశోక్ కుమార్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ గొట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 16 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకొర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని,వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,విజయ్,రమేష్, రాంబాబు,లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గవ్వల పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 16**
చిన్న శంకరం పేట మండలం జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గవ్వల పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, లు ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు మొక్కను అందచేసి ఆర్డిఓ స్వాగతం పలికారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాముఖ్యతనిస్తూ నిధులు కేటాయించడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గం రామాయంపేట శివారులో సుమారు 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి భవిష్యత్ తరాల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు, మెదక్ నియోజకవర్గ అభివృద్ధి గత పది సంవత్సరాలలో జరగని ఏడాదిన్నరలోపే చేసి చూపించడం జరుగుతుందని ఆయన తెలిపారు, మెదక్ నియోజకవర్గం లోని ఏడుపాయల దేవాలయ అభివృద్ధి మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పరచడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా చేసి చూపించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ మన్నన్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానా సత్యనారాయణ, యాదవరావు, రాజు రెడ్డి, చిరంజీవి,అక్బర్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి



**సైదాపూర్ ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొత్తలపల్లి గ్రామంలో సొసైటీ వారి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం అర్హులైన అభ్యర్థులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు న్యాయం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేదల తరఫున నిలబడే ప్రభుత్వంఅని , ఇది ప్రజా ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుందని వారు తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, సహకార పరపతి చైర్మన్ తిరుపతిరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బస్టాండ్ లో వర్షం వస్తే చిత్తడి



**-అనాత్రానికి నెల ఏమైనా. కొత్తగూడెం బస్టాండ్...**
**-చోద్యం చూస్తున్న అధికారులు...**
**-పట్టించుకునే నాధుడు లేదంటున్న ప్రయాణికులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 16 మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం. కొత్తగూడెం ఏరియా బస్టాండ్ లో. వర్షం వస్తే. బస్టాండ్ వెలుపుల. అంతా వర్షపు నీల మయం. చిన్న చిన్న వర్షానికి. పైకపు లీకై. బస్టాండ్ ఆవరణలో. అంతా వరదమయం. చోద్యం చూస్తున్న. ఆర్టీసీ ఆర్ఎం. ఇకనన్న స్పందించి. లీకేజ్ నుంచి వచ్చే వర్షపు నీటిని. అదుపు చేయాలని. ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని ఏలనాటి బస్టాండ్ ను. పట్టించుకునే నాధుడే లేక. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే కొత్తగూడెం బస్టాండ్. స్థానిక ప్రజాప్రతినిధులు. గొప్పలు చెప్పుకుంటూ. కొత్తగూడా నీ సస్యశ్యాలను చేస్తున్నామని. చెప్పుకుంటూ కాలాన్ని వెల్లబుచుతున్నారు. ఇకనన్న ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి. అపరిశుభ్రత ఉన్న. కొత్తగూడెం బస్టాండ్ ను. ఆధునిక అంగులతో రూపుదిద్దుతాలని. ప్రయాణికులు కోరుకుంటున్నారు. కనీసం పెయింట్లు కూడా వేయకుండా. చోద్యం చూస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి. మరమ్మతులు చేయించి రంగులు వేపించి. రూపుదిద్దాలని. ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉన్నతులుగా ఎదగడమే అంబేద్కర్ కు ఘన నివాళి




**జహీరాబాద్, ఏప్రిల్ 16 (మన వార్తా):** దళితులు విద్యావంతులుగా ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించిననాడే భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయం సిద్ధించినట్లని వక్తలు అన్నారు. జహీరాబాద్ మండలం బూర్దిపాడ్ గ్రామంలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ జహీరాబాద్ డివిజన్ కన్వీనర్ నర్సయ్య, గాయకులు రచయిత రాంచందర్ భీంవంశి, డిక్కి నాయకులు జనార్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యావంతులుగా ఎదిగితేనే సమాజంలో గౌరవం దక్కుతుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. డాక్టర్ అంబేద్కర్ పీడిత ప్రజల బానిస సంఖ్యలను తుంచడానికి తన కుటుంబ సభ్యుల జీవితాలను త్యాగం చేశారని అన్నారు. యువత మహనీయుల జీవితాలను అధ్యయనం చేస్తూ, తమ జాతి భూత భవిష్యత్తు జీవితాలను అధ్యయనం చేస్తూ వర్తమాన జీవితాన్ని గడపాలని హెచ్చరించారు. మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులను గౌరవిస్తూ సక్రమమైన మార్గంలో ముందుకు వెళుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అర్ధరాత్రి వరకు జరిగిన జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి పడావ్, బేటి బచావ్ ముఖ్యఅతిథిగా

## హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

**రామయంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 16**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంగన్వాడి పోషణ పక్షంలో భాగంగా బేటి బచావ్, భేటీ పడావ్, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోపే మహిళలు బాగుండాలని పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ మంచిగా ఎదగాలని ఉద్దేశంతో అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక పదార్థాలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు, గత పది సంవత్సరాల కాలంలో అంగన్వాడీ టీచర్లను మహిళలను పట్టించుకున్న పాపను పోలేదని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందివ్వడం జరుగుతుందని, చిన్న వయసులోనే పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తేనే పిల్లల ఎదుగుదల బాగుంటుందని, పిల్లల ఎదుగుదలనే భవిష్యత్ తరాల ఎదుగుదల అని ఆయన అన్నారు, విద్య వైద్యమే చాలా ముఖ్యమని ప్రభుత్వం వాటిపైనే దృష్టి పెట్టడం జరిగిందని అందుకే మెదక్ నియోజకవర్గం లోని మెదక్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు, రామాయంపేట అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని, వన దుర్గామాత ఆలయం కాశ్మీర్లో ఒకటైతే రెండవది మన ఏడుపాయల లోనే ఉన్నదని అందుకే ఆ దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్నామని ఆయన తెలిపారు, అంగన్వాడి కేంద్రాల కోసం అంగన్వాడి టీచర్ల కోసం గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నూతనంగా అంగన్వాడి కేంద్రాలు అంగన్వాడి టీచర్ల కోసం నోటిఫికేషన్ వేయడం జరిగిందని, అంగన్వాడి టీచర్ల సమస్యలు తన సమస్యలుగా భావించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓ కుటుంబ సభ్యుడిగా చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి మండల తహసిల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో షాజీలోద్దీన్,మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ, జిల్లాసీడిపిఓ, హేమలత, మెదక్ ఆర్డీవో రమాదేవి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, రామాయంపేట సిడిపిఓ స్వరూప రాథోడ్, రామయంపేట క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి స్కూల్ డే



**జహీరాబాద్, ఏప్రిల్ 16 (మన వార్తా):** జహీరాబాద్ పట్టణం బసవేశ్వర వీధి లో అంగన్వాడీ స్కూల్ డే, పోషణ పక్వాడా (పట్టభద్రుల) డే (దినోత్సవాన్ని) జరిపారు. బసవేశ్వర వీధి కమిటీ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి అంజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరి అంగన్వాడీ లో చేర్పించడం పై అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాల లకు ధీటుగా అంగన్వాడీ లో అన్ని ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ పేర్కొన్నారు. పిల్లలతో కృత్యాలను ప్రదర్శింపజేసి, అయిదు సంవత్సరాలు నిండిన పిల్లలకు అసెస్మెంట్ పత్రాలను ఇచ్చి, పట్టభద్రుల క్యాప్ తో సత్కరించారు. అనంతరం పోషణ కార్యక్రమాన్ని నిర్వహించి, 1000 రోజుల ప్రాముఖ్యత, న్యూట్రీషియన్, ఆరోగ్య పోషణలపై అవగాహన కల్పించి పిల్లల తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, సునితాబాయి, టీచర్లు వందన, ప్రమీల, సుకన్య, వసియా బేగం, మాధవి, నిర్మలా, ప్రియదర్శిని తది పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సీఈఓ ఎల్లయ్య



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 16**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎంపీపీ కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు, ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడి ఉపాధి పనులపై అడిగి తెలుసుకున్నారు, ఈజీఎస్ రికార్డులను పరిశీలించారు, ఉపాధి పనులు నడిచే ప్రాంతంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వస్తువులు ఏర్పాటు చేయాలని ఆయన ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఉపాధి హామీ ఎపిఓ రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్..



**-పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు నమ్మకం,భరోసా కలిగించాలి..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ బుధవారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ సంబంధించిన రికార్డులను,పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు,ఎలాంటి సమస్యలు ఉన్నాయా,స్టేషన్ పరిధిలో నవెూదు అవుతున్న కేసుల వివరాలు,పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి,స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడి షీటర్లు ఉన్నారు,వారిని ఎలా తనీఖీ చేస్తారని స్థానిక ఎస్సై కదిరే శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని,చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు.పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ,హిస్టరీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలని,మత్తు పదార్థాలపై,సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.అధికారులకు,సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని,ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ రకల పండ్ల మొక్కలతో ఏర్పాటు చేసిన తోటకు వాటర్ డ్రిపింగ్(బిందు సేద్యం)ప్రారబించి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారమని,ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ మొగిలి,ఎస్సై శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ని కలిసిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ , ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికై, బుధవారం రోజు ప్రమాణ స్వీకారం చేసిన డా. దాసోజు శ్రవణ్ ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి



-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...

**హనుమకొండ ఏప్రిల్ 16(మనవార్త ప్రతినిధి):** మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చుయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవో లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం పక్వాడా ఉత్సవాలు..



**వేములవాడ , ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)** పోషణ పక్షంలో భాగంగా ఎదురుగట్ల చెక్కపల్లి అర్చనపల్లి మూడు గ్రామాల బాలింతలకు అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అండ్ వేములవాడ రూరల్ మండల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీరాజ్యం సార్ తల్లుల పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి డి డబ్ల్యు లక్ష్మీరాజం వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల సఖి సిడి రోజా పోషణ అభియాన్ రాజ్ కుమార్ మరియు అంగన్వాడీ టీచర్స్ పద్మ అంజలి విజయ సులోచన ఆశ వర్కర్ మల్లీశ్వరి అంగన్వాడి సహాయకురాలు లావణ్య గర్భవతులు బాలింతలు తల్లులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రియాశీల సభ్యుల సమావేశం మాజీ బీసీ కమిషనర్ మెంబర్ తల్లోజి ఆచారి



**ఆమనగల్. ఏప్రిల్ 16 మనవార్త ప్రతినిధి** అమంగల్ మున్సిపాలిటీ మరియు అమంగల్ మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాజీ బీసీ కమిషన్ మెంబెర్ ఆచారి అమంగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి చర్చించడం జరిగింది. రేపు రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపిటిసి ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలోఉండేప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చిన కార్యక్రమములు చేస్తూ ఉంటేనే పార్టీ గుర్తించే రానన్న రోజుల్లో పార్టీకి మంచి పేరు వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్,ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు కేకే ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య, కౌన్సిలర్స్ మాజీ విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్,కృష్ణ నాయక్, చెన్నకేశవులు,ఝాన్సీ శేఖర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోళ్ళు మహేష్, చెక్కల సాయి, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్,వెంకటయ్య,నరేందర్ రాథోడ్, నరేష్ నాయక్,శ్రీనివాస్, రాఘవేందర్, భగవాన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు నాటక రంగ దినోత్సవం



**కొడిమ్యాల :ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ )** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కడవెడ కళాసాహితి ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నాటక రంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కడమెడ కళాసాహితి సభ్యులు మాట్లాడుతూ మరుగున పడుతున్న కళా రంగాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజలను కోరారు, ప్రతి ఒక్కరు కలలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడమెడ కళాసాహితి అధ్యక్షులు మల్లార రాజయ్య, ఉపాధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి, కార్యదర్శి ఇనుగంటి సత్యానందం , సభ్యులు ముమ్మాడి హరికృష్ణ ,కంచర్ల గంగాచారి ,గ్రామస్తులు గజ్జల శ్రీనివాస చారి, ఎల్లం శ్రీనివాస్, తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

# రద్దీ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు



**హసన్ పర్తి ఏప్రిల్ 16(మనవార్త ప్రతినిధి):** రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న దిచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి కాజీపేట ఏసిపి తిరుమల్ వివరాలను వెల్లడిస్తూ ఈ రోజు ఉదయం హసన్పర్తి పోలీసులు హసన్పర్తి మండల కేంద్రంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి పోలీసుల నిర్వహిస్తున్న తనీఖీలను గమనించి అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహనానికి సంబంధించి ఎలాంటి అధారాలు లేకపోవడం పోలీసులు నిందితుడుని విచారించగా జనగామ జిల్లా, చిలుపూర్ మండలం, ఫతేపూర్ గ్రామం, ప్రస్తుతం హనుమకొండ, గోపాల్పుర్లో నివాసం వుంటున్న గుగులోత్ చందు లాల్ వయసు 24, గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ లైసెన్స్ లేనందున స్నేహితుడి లాగిన్ ఐడీతో జోమాటో, స్విగ్గీ, ర్యాపిడో సంస్థల్లో పనిచేస్తున్నాడు. వీటీ ద్వారా వచ్చే ఆదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయిస్తే వచ్చే డబ్బు జల్సాలు చేయాలకున్నాడు నిందితుడు. ఇందులో నిందితుడు తాను అనుకున్న ప్రకారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7, హసనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, కెయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడంతో పాటు నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పరిధిలొ4, భువనగిరిలో2, హైదరాబాద్లో 1 చోప్పున మొత్తం 18 ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. నిందితుడు చోరీ చేసిన వాహనాలను అవకాశం చూసుకోని విక్రయించేందుకు తన భద్రపర్చుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుడి ఇంటి చోరీ అయిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసిపి వెల్లడించారు. నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపి తిరుమల్, హసన్పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్, రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్, తిరుపతయ్య, భరత్కుమార్, దేవేందర్, మహేందర్, రమేష్, పూర్ణచారీ, రాజ్కుమార్, సోమన్న, ధనుంజయ, నాగరాజు, నవీన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ అభినందించారు.

# తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి ప్రజా,పౌర సంఘాల మద్దతు




**వరంగల్ ఏప్రిల్ 16(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమం లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు ప్రభుత్వమే వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇఃడ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గడువు పొడగించకుండా మంజూరు చేయాలని బుధవారం వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ మంజూరు కోసం 3వ రోజు కొనసాగుతున్న దీక్ష లో భాగంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కాకతీయ విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా, తిరునహరి శేషు జర్నలిస్టులకు మద్దతు పలికారు ఈ సందర్భంగ డా,శేషు మాట్లాడుతూ వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ ఇండ్ల ముందు నిరాహార దీక్ష చేపట్టారనీ వారికి మద్దతుగా బీసీ జేఏసీ మద్దతు ప్రకటించామని తెలిపారు జాప్యం చేయకుండా వెంటనే ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజాప్రతినిధులను కోరారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ కలలను నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ లను గత బిఆర్ఎస్ కేటాయించినా ఇండ్లు ఇవ్వలేకపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు కావస్తున్న జర్నలిస్టులకు నీడ లేకపోయిందని విమర్శించారు జర్నలిస్టులకు ప్రజాలకు ప్రతినిధులకు మధ్యగా జరిగే సమాచారాన్ని తెలియపర్చే వారు జర్నలిస్టులు వారికి పేపర్ సంస్థ నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబంతో జీవనాన్ని గడుపుతున్నారు ఇంటి అద్దె కట్టలేక నాన్న అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ యొక్క సమస్యలను అర్థం చేసుకొని వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని కోరారు కార్యక్రమం లో సిపిఐ, ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అకినేపల్లి యాదగిరి,బిజెపి నాయకుడు వన్నాల వెంకట రమణ,డిప్యూటీ మేయర్, శమీమ్, మసూద్,కార్పొరేటర్ మరుపల్లి రవి, కేయు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎర్రబొజ్జు రమేష్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల కు సంఘీభావం తెలిపారు.

# నిరుపేదల బాధలు తెలిసినవాడు మా ఉప్పల వెంకటేష్...




**తలకొండవల్లి. ఏప్రిల్ 16 మనవార్త ప్రతినిధి.** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ లో పడకల్ గ్రామపంచాయతీ బండగల శాంతమ్మ వైఫ్ ఆఫ్ జంగయ్య కి రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్ల నిర్మాణంలో భాగం గా స్లాబ్ కొరకు స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ రోజునిరుపేదకుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులుఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ చెవిటి విజయ్ కుమార్ మాజీ మాజీ సర్పంచ్ రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్



**గజ్వేల్ ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా జగదేపూర్ మండలం అల్ రాజ్ పేట్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది కందుకూరి కరుణాకర్ బార్ అసోసియేషన్ ఆఫ్ గజ్వేల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ ఆఫ్ గజ్వేల్ లో ఎలక్షన్స్ 2025 -26 కు కొనసాగుతున్నదున బుధవారం మరికంటి శ్రీనివాస్ న్యాయవాదిపై అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు అనంతరం గజ్వేల్ అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక చేతుల మీదుగా ప్రమాణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ముందుగా ఈ అవకాశం ఇచ్చిన గజ్వేల్ అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే నాతోపాటు న్యాయవాదులకు సీనియర్ జూనియర్లకు తెలియజేయునది ఏమనగా ఇలాంటి పెద్దల సహకారం కోరుకుంటూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఎలాంటి గొడవలు జరగకుండా అందర్నీ కలుపుకొని విధంగా నడుచుకుంటానని తెలియజేస్తున్నారు అనంతరం సహచర న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# కోతి కరిచి విద్యార్థికి గాయాలు

**శంకరపట్నం:ఎప్రిల్16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కోతి కరిచి విద్యార్థికి గాయాలైన సంఘటన మొలంగూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న చిలివేరు రిషి కుమార్ బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో సైకిల్ నిలిపి క్లాస్ రూమ్ లోకి వెళ్తుండగా మూడు కోతులు మీద పడి గాయపరిచాయి. విద్యార్థి కాలుకు గాయాలవడంతో కుటుంబ సభ్యులు కేశవపట్నం పిహెచ్ సీ కి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. ఇదే పాఠశాలలో గతంలో ఉపాధ్యాయురాలును, విద్యార్థులను కోతులు గాయపరిచిన సంఘటనలు ఉన్నాయి.

# పశువులకు గాలికకుంటు వ్యాధి టీకాల పంపిన



**కొడిమ్యాల: ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ )** జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామంలో బుధవారం పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదెలు, ఆవులు, లేగదూడలకు మరియూ ఎద్దులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యథం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తున్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవిలో పశువుల రక్షణకు రైతుల తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోడిమ్యల మండల వెటర్నరీ డాక్టర్ డాక్టర్ సైండ్లా రాకేష్ మరియు సహాయక సిబ్బంది జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మహమ్మద్ ఇషాక్, స్వామి, రాజు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే

**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి , చిన్నరావులపల్లి గ్రామాలలో గురువారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.. హాజరైన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా మన తెలంగాణ రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందన్నారు. మన ప్రభుత్వం వడ్లు త్వరగా కొనుగోలు చేస్తుందని కొన్న వెంటనే 3 రోజుల్లోనే రైతుల కాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేయడానికి రెండు నెలలు సమయం పట్టేదని , కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. బీసీ , ఎస్సీ , ఎస్టీ హాస్టల్లలో సన్నం బియ్యంతో అన్నం పెడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు ధారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని , రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పిఏసిఎస్ చైర్మన్లు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ



**గజ్వేల్ ఏప్రిల్ 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఇటీవల ప్రారంభించిన వాసవిమాత చలివేంద్రం వద్ద డాక్టర్ లింగం సౌజన్యంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం అని వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి మాత చలివేంద్రం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులను అభినందించారు, అనంతరం నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, శివకుమార్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా దాదాపు 10 సంవత్సరాలుగా వాసవి మాత చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి బుధవారం మజ్జిగ, అంబలి పంపిణీ చేయడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీ అంగన్వాడి లో పోషణ పక్షోత్సవాలు




**గజ్వేల్ ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మహిళలు గర్భవతులు అందుబాటులో ఉండే పోషకవిలువలు గల ఆకు కూరలు,చిరుదన్యాలు, పండ్లు తీసుకోవాలని వాటితోనే ఆరోగ్యం అని ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీ లక్ష్మి అన్నారు. బుధవారం పోషణ పక్షోత్సాలలో భాగంగా గజ్వేల్ పట్టణం లోని ఆర్ అండ్ ఆర్ కాలిని వెములఘట్ లో పౌస్టికాహారం పై చిరుధాన్యాల పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడి ముసుగులో ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు



**-దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న బిజెపి సర్కార్...**

**-సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా ...**

**గజ్వేల్ ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి జీ మురళి)**ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జి షీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహు ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అక్రమంగా సీజ్ చేయడంతో పాటు కేసులు బనాయిస్తే భయపడతారనుకోవడం వారి భ్రమే అవుతుందని స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా,కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొక్క%శీ% సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన



**-స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం..**

**-స్వామి వారికి ఘనంగా తోమాల సేవ...**

**-అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి తీరు వీది ఉత్సవం..**

**-స్వర్ణగీరీశున్ని చూసి ఆనంద పరవశులైన భక్తులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# మెడిసిటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**-ప్రారంభించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత అంక్షారెడ్డి..**

**-పెద్ద ఎత్తున వైద్య సేవలు పొందిన రోగులు ...**

**-ఉచితంగా వైద్య వరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ ..**

**గజ్వేల్ ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ తోపాటు ప్రజ్ఞాపూర్, నంగాపూర్, సంగుపల్లి, క్యాసారం, ముట్రాజ్ పల్లి తదితర ప్రాంతాలకు చెందిన వేయి మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. కాగా మొదటగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుండగా, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ అనిమిషా, డాక్టర్ అమూల్య, డాక్టర్ రిషిత, డాక్టర్ హర్ష, డాక్టర్ సంతోష్, డాక్టర్ దీక్షిత, డాక్టర్ అఖిలేష్, డాక్టర్ డేనియల్, డాక్టర్ నవ్య, డాక్టర్ డింపుల్ తదితరులు గుండె, చెవి, ముక్కు, గొంతు, కీళ్ల నొప్పులు, చర్మ, దంత, నరాలు, సాధారణ, తదితర వ్యాధులకు సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేతలు సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నేతలు రమేష్ గౌడ్, బెజగామ బాబు సుఖేందర్ రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, అజ్గర్ , అంజాద్, బాబురావు, అజహర్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన మేడిసిటీ ఆసుపత్రి యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి



**-సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూభారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రతి ఒక్క రెవెన్యూ అధికారి , సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లాలోని తాసిల్దారులు , డిప్యూటీ తహసిల్దార్లు , రెవెన్యూ సిబ్బందికి భూ – భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి అనేది ఏమైనా భూ సమస్యలు ఉంటే సులభతరంగా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించవచ్చని అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రతి భూమి ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో రేపటి నుండి జరగబోయే అవగాహన సదస్సులు , క్యాంపులు ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించి వారి యొక్క భూ సమస్యలకు ఈ చట్టం సత్వర పరిష్కారం అవుతుందని తెలియజేయాలన్నారు. ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ , కర పత్రాలు , పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని , ప్రతి ఒక్క గ్రామ సమావేశంలో రైతులు , ప్రజల సమస్యలు తెలుసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారత్ ను ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి , జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



**జహీరాబాద్, ఏప్రిల్ 16 (మన వార్తా):** న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు, ఎస్ఐ చల్లా రాజశేఖర్ లతో కలిసి పోలీస్ స్టేషన్ చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనికి చేసి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పరుచుకుని, వారితో మమేకమై ఉండాలని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతం అయినందున నేరస్తుల పై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు.

## దుండిగల్ మున్సిపాలిటీలో డ్రై బజార్ వేలంపాట ఏర్పాటుచేసిన మున్సిపల్ కమిషనర్



**దుండిగల్, ఏప్రిల్ 16(మన వార్త ప్రతినిధి రాజు)**

దుండిగల్ మున్సిపాలిటీలో ఈరోజు జరిగిన డ్రై బజార్ వేలంపాట ఈరోజు ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ సమక్షంలో జరిగింది, ఈ టెండర్ లో పాల్గొన్నవారు, ఎన్ సత్యవతి, అమీగో ఎంటర్ప్రైజెస్, ఎల్ అరుణ్ కుమార్, కే శ్రీనివాస్, ఏ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు, ఈ వేలం పాటలో అత్యధికంగా పాడిన వారు ఎన్ సత్యవతి 23,00,000/ %ూ% 1 పాడినారు, తరువాత %ూ% 2 గోపాల్ రెడ్డి 22,00,000/ పాడినారు, ఎల్ వన్ గా వచ్చిన ఎన్ సత్యవతిని ఫైనల్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు

## తాగునీటికి సమ్మక్కసాగర్ బ్యారేజ్ నీరు విడుదల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 17 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో త్రాగు నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుంచి నీరు విడుదల చేసినట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణతో మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారుల సమన్వయతో 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి



**జమ్మికుంట, ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ అరుదైన గౌరవం గిన్నిస్ బుక్ లో దక్కింది. వివరాలలోకి వెళితే డిసెంబర్ 1, 2024లో నిర్వహించిన పియానో వాయిద్య పోటీల్లో పాల్గొనగా, ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వగా ఇతనికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. కీబోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో ,కృషితో ఇటువంటివి సాధించవచ్చని చెప్పారు. జోయల్ మేక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.జోయల్ మేక్ ను పలువురు అభినందించారు.

## గ్రామస్తులకు అందని చేపలు.ఎవరికి ఎంత వాటా అని నిలదీస్తున్న ప్రజలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 16 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ మండలంలో గల సింగభూపాలెంప్రాజెక్టు నందు ప్రతి సంవత్సరం చేప పిల్లలను ప్రభుత్వ సబ్సిడీ ద్వారా ఇందులో ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టి లక్షలాది చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆ స్థానిక ఎమ్మెల్యే మంత్రుల ద్వారా చేపట్టడం జరుగుతుంది.ప్రతియేటా ఇదేవిధంగా చేపలు పిల్లల్ని విడుదల చేస్తూ సంవత్సరం తర్వాత కొత్తగూడెం మత్స్యశాఖ సహకారంతో చేపలను చెరువు ద్వారా పెంచుతూ వస్తున్న ప్రభుత్వ మచ్ సహకార సంఘం ప్రతి సంవత్సరం ఈ చెరువుపై ఉన్న సభ్యులు అమ్మకానికి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత అమ్మకాలు మొదలుపెడతారు సింగభూపాలెం ప్రాజెక్టు ఆయకట్ట సుమారు 2500 ఎకరాలు వరకు నీటి సౌలభ్యత కలిగి ఉంటుంది ఈ చెరువుపై సభ్యులు సుమారుగా 500 మంది వరకు ఉంటారు ఈ చెరువు ఆయకట్ట సింగభూపాలెం సుజాతనగర్ మంగపేట చుంచుపల్లి కొత్తజనాపురం పాతంజనాపురం మంగపేట నరసింహసాగర్ తదితర గ్రామాలకు ఈ ఆయకట్ట ద్వారా నీరు సరఫరా అవుతుంది సభ్యులు సహకారంతోచేపలు పడుతూ స్థానికులకు సరైనద ప్రాధాన్యత ఇవ్వని చాపల చెరువు సభ్యులు ప్రతి సంవత్సరం పది రూపాయల చొప్పున రేటు పెంచుతూ చేపలను విక్రయిస్తున్న వైనం ఇలా ప్రతి సంవత్సరం చాపలు రేటు పెంచుకుంటూ పోతే స్థానికులు చేపలు ఎలా తినాలి అని వాపోతున్నారు చేపలు అమ్ముకునే గంపల వాళ్లకు కిలో 70 నుంచి 80 రూపాయలు అమ్ముతూ స్థానికులకు స్థానికేతులకు మరి ఇతరులకు 140 రూపాయలు చొప్పున విక్రయిస్తున్న సభ్యులు ఇదేమి అని స్థానికులు ప్రశ్నించగా స్థానికులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సభ్యులు చిన్న చేపలు అమ్ముతూ ఈరోజుకి ఇవే చేపలు ఉన్నవి కావాలంటే తీసుకోండి లేకపోతే లేదు అని సమాధానం చెబుతూ జనాలపై హుకుం జారీ చేస్తున్నారు సింగభూపాలెం చెరువు చేపలంటే ఈ జిల్లాలోనే ఎంతో ప్రాముఖ్యత ఈ చెరువులో కొనేటందుకు ఈ జిల్లా వాసులు నలుమూల నుంచి ఈ చెరువు వద్దకు వచ్చి చాపలు కొనుక్కొని పోతూ ఉంటూ ఉండేవారు ఈ సంవత్సరం పెంచిన ధరలను చూసి జనం బెంబేలెత్తి వామ్మో అంటూ చాపలు కొనలేని పరిస్థితి గ్రామస్తులకి ఒక రకమైన చాపల అమ్ముతూ అమ్ముకునే గంపల వారికి మరో రకమైన చాపలు అమ్ముతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు బయట చేపలకు రేటుకు మరియు చెరువు దగ్గర చాపల రేటుకు కొద్ది మాత్రం తేడా ఉన్నందున ప్రజలు ప్రభుత్వానికి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని వేడుకుంటున్నారు జిల్లా మత్స్యశాఖ అధికారులు ఈ విషయంన్నీ పరిగణలోకి తీసుకొని సంబంధిత అధికారులకు ఈ విషయాన్ని చేరవేసి పరిసర ప్రాంత ప్రజలకు రేట్లు అందుబాటులో ఉండే విధంగా రేట్లను సరిచేసి అమ్మాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు అదేవిధంగా సింగభూపాలెం ప్రాజెక్టులో సభ్యత్వం ఉన్న సభ్యులతో కాకుండా ఇతరులతో చేపలు పట్టించి వాటిని లారీల ద్వారాఎవరికి తెలియకుండా బయటి వారికి విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వెల్లివెత్తుతున్నవి చాపలు కొందామని ఆశతో చెరువు దగ్గరకు వస్తే నిరాశతో వెను తిరుగుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోని చెరువులో నాణ్యమైన సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని సుజాతనగర్ మండల ప్రజలు కోరుతున్నారు.

## 25 వసంతాల బిఆర్ఎస్ రజతోత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలి



**-డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి..**

**-హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు హాజరై ముఖ్య విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న రాజాతోత్సవాల సందర్భంగా వరంగల్ లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి సభకు తరలించి విజయవంతం చేయాలని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు , గ్రామ శాఖ అధ్యక్షులకు విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేతగాని హామీలను ఇచ్చి ప్రజలను ఉసిగొలిపి గద్దెనెక్కిందని , ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయక పోవడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని..అందుకు ప్రజల్లో ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతనే నిదర్శనమని అన్నారు.

## చేనేత వస్త్రాల తయారీపై అవగాహన కార్యక్రమాలు..



**-హాజరుకానున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్ లకు తగు ఏర్పాట్లు...**

**-రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

చేనేత వస్త్రాల తయారీపై అవగాహన కార్యక్రమాలకు హాజరుకానున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ అన్నారు. గురువారం రోజు పోచంపల్లి లోని హ్యాండ్లూమ్ పార్క్ ను రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి పర్యటన ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా టూరిజం శాఖ సెక్రటరీ మాట్లాడుతూ తెలంగాణలో పోచంపల్లి అనేది చేనేత , మగ్గంలో చాలా పేరు గాంచినది. మే 15వ తేదీన జరగబోయే మిస్ వరల్డ్ అవగాహన కార్యక్రమం ద్వారా ఇంటర్నేషనల్ ఆడియన్స్ , ఇండియన్ ఆడియన్స్ కు చెప్పే విధంగా ప్రమోట్ చేస్తారని అన్నారు. మిస్ వరల్డ్ పర్యటనలో బాగంగా పార్కు యొక్క రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ముఖ్యమైన , ప్రదేశాల్లో వీరు పర్యటిస్తారని తెలిపారు. పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడ పట్టణంలోనిలాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు...



**వేములవాడ ఏప్రిల్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి పప్రవీణ్)**

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 50మంది పోలీసులతో వేములవాడ పట్టణంలోని లాడ్జిలలో తనిఖీలు చేపట్టారు ఈ క్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లాడ్జిలలో ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు లాడ్జిలకు వచ్చే యాత్రికుల వద్ద సరైన గుర్తింపు కార్డులు తీసుకోవాలని మరియు వారి సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయాలని ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ సూచించారు.

## జమ్మికుంటకే వన్నె తెచ్చేలా కొత్తపల్లి కూడలికి ప్రణాళిక..



**-మున్సిపల్ కమిషనర్ జంక్షన్ స్థల పరిశీలన...**

**జమ్మికుంట, ఏప్రిల్ 16( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జంక్షన్ లలో ముఖ్యమైన జంక్షన్ కొత్తపల్లి జంక్షన్ అని, జమ్మికుంటకే వన్నె తెచ్చేలా జంక్షన్ ఏర్పాట్లు చేయబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. బుధవారం కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఇల్లందకుంట, ధర్మారం, కొత్తపల్లి పలు గ్రామాలకు వెళ్లే దారిలో ఉన్న ప్రధాన కూడలి కొత్తపల్లి కూడలి (జంక్షన్) అని, ప్రజలకు ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జంక్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఇప్పటి వరకు 15లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన నిధులకై సిడిఎంఏ కు లేఖ పంపినట్లు కమిషనర్ తెలిపారు. ఇల్లందుకుంట సీతారామ చంద్ర స్వామి ఆలయానికి వెళ్ళే వారు, ధర్మారం వైపు వెళ్ళేవారు, కొత్తపల్లి వారికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చూస్తామన్నారు. ఈ జంక్షన్ ను చూడగానే జమ్మికంట అభివృద్ధి తెలియాలని,అధునాతన రీతిలో ఈ జంక్షన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి. పి. ఓ. శ్రీధర్, అర్ ఐ భాస్కర్ లతో పలువురు పాల్గొన్నారు.